అసోసియేట్ ప్రొఫెసర్‌గా ప్రవీణ్‌కుమార్

ప్రవీణ్‌కుమార్

బెల్లంపల్లి, జనవరి 2: ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎఫ్ఏసీ ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వరిస్తున్న డాక్టర్ టీఎస్ ప్రవీణ్‌కుమార్ అసోసియేట్ ప్రొఫెసర్‌గా ఉద్యోగోన్నతి పొందారు. కళాశాలలో ఆంగ్ల విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ఆయనకు ఉద్యోగోన్నతి కల్పిస్తూ కమిషనరేట్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్ (సీసీఈ) అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. రెండున్నరేళ్లుగా కళాశాలలో విధులు నిర్వర్తించిన ఆయనను కళాశాల ఎఫ్ఏసీ ప్రిన్సిపాల్‌గా ఇటీవలే నియమించింది. అనుభవం, ప్రతిభకు పట్టం కడుతూ అసోసియేట్ ప్రొఫెసర్‌గా డిగ్రీ విద్యాస్థాయిలో ఉన్నత స్థానాన్ని కల్పించింది. ప్రవీణ్‌కుమార్‌ను కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు, లెక్చరర్లు, బోధనేతర సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

ప్రభుత్వ పథకాలపై కళాజాత

మందమర్రి, జనవరి 2: రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆటా పాటలతో ప్రచారం చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. మందమర్రి మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మంగళవారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో కళాకారులు ఆట, పాటలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు లావుడ్య రమేశ్, ముల్కల్ల మురళి, మామిళ్ల లచ్చన్న, వెల్తూరి పోషం, కొప్పర్తి రవీందర్, బీరుపూరి శ్రీనివాస్, సల్లూరి కిష్టయ్య, రామటెంకి రాజతిరుపతి, గొడిసెల కృష్ణ, లింగంపల్లి రాజేశ్, వావిలాల నాగలక్ష్మి, మిట్టపల్లి సంధ్య, చేగొండ నిరోష, ఎస్‌కే సమీరా, వడకపురం రవికుమార్, కాసిపేట సంతోష్, దయా సుధాకర్, సల్లూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరూ అర్జీలు పెట్టుకోవాలి

- కలెక్టర్ బదావత్ సంతోష్
- వెల్గనూర్ ప్రజాపాలన కేంద్రం పరిశీలన

దండేపల్లి : వెల్గనూర్‌లో దరఖాస్తులను పరిశీలిస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్

తాండూర్: మాదారంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఆర్డీవో హరికృష్ణ

దండేపల్లి, జనవరి 2: అర్హులందరూ అర్జీలు పెట్టుకోవాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ సూచించారు. దండేపల్లి మండలంలోని వెల్గనూర్‌లో ప్రజాపాలన కేంద్రాన్ని మంగళవారం సందర్శించారు. అర్జీదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. దరఖాస్తు సమర్పణలో ఇబ్బందులపై అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తు ఫారం ఇక్కడే ఇచ్చారా..? బయట కొనుక్కున్నారా..? అని అడిగి తెలుసుకున్నారు. రేషన్ కార్డులు లేకున్నా ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలన్నారు. మండలంలోని అల్లీపూర్, కాసిపేట, గుడిరేవు గ్రామాల్లో అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, జడ్పీటీసీ గడ్డం నాగారాణి, మండల ప్రత్యేకాధికారి స్వామిరెడ్డి, ఎంపీడీవో మల్లేశ్, డిప్యూటీ తహసీల్దార్ విజయ, ఆర్ఐలు చంద్రమౌళి, భూమన్న, ఎంపీవో శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు శంకరయ్య, రాజయ్య, లింగవ్వ, యశోద, వ్యవసాయాధికారి అంజిత్‌కుమార్, జీపీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలున్నారు.

జన్నారంలో..

జన్నారం, జనవరి 2 : మండలంలో రేండ్లగూడ, తొమ్మిదిగుడిసెలపల్లె, సింగరాయిపేట, రోటిగూడలో నిర్వహించిన కార్యక్రమంలో తహసీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో అరుణారాణి, సర్పంచ్‌లు నెమలికొండ ఆశారాజ్, కుదిరే రామక్క, జే నడిపి భీమయ్య, మలక విజయ, ఎంఈవో విజయ్‌కుమార్, ఏఈవో అక్రమూల్లాఖాన్, శ్రీసంధ్య, కార్యదరులు, అధికారులు పాల్గొన్నారు.

మంచిర్యాలలో..

మంచిర్యాలటౌన్, జనవరి 2: మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలోని 36 వార్డుల్లో దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. డిసెంబర్ 31, జనవరి1న సెలవులు రావడంతో దరఖాస్తులను స్వీకరించలేదు. తిరిగి మంగళవారం స్వీకరించారు.

భీమారం మండలంలో..

భీమారం, జనవరి 2 : భీమారంతో పాటు అన్నిపలు గ్రామాల్లో దరఖాస్తులు స్వీకరించారు. ఎంపీడీవో శ్రీనివాస్, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కోటపల్లిలో..

కోటపల్లి, జనవరి 2 : కోటపల్లి మండలంలో కోటపల్లి, కొండంపేట, అన్నారం, రాపనపల్లి గ్రామాల్లో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఎంపీడీవో కే భాస్కర్, తహసీల్దార్ మహేంద్రనాథ్, ఎంపీవో అక్తర్ మొహియుద్దీన్, డిప్యూటీ తహసీల్దార్ నవీన్ కుమార్, ఏవో మహేందర్, సర్పంచ్‌లు రాగం రాజక్క, బోరుకుంట శంకర్, రమేశ్, గుర్రం లక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు రాజశేఖర్, అనిల్, వెంకటేశ్వర్, కమల్‌హాసన్ తదితరులు పాల్గొన్నారు.

తాండూర్‌లో..

తాండూర్, జనవరి 2 : ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవాలని బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ అన్నారు. మండలంలోని కిష్టంపేట్, మాదారం గ్రామాల్లో తహసీల్దార్ రోహిత్ దేశ్‌పాండే, ఎంపీడీవో ప్రవీణ్ కమార్, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పూసాల ప్రణయ్‌కుమార్, జడ్పీటీసీ సాలిగామ బానయ్య, సర్పంచ్ సార్ల పద్మ, ఎంపీటీసీ సూరం రవీందర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

కాసిపేటలో..

కాసిపేట, జనవరి 2 : కాసిపేట మండలంలోని సోమగూడెం, లంబాడీతండా(డీ), మల్కేపల్లి, ధర్మారావుపేట, రొట్టిపల్లి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాల్లో జడ్పీ వైస్ చైర్మన్ తొంగల సత్యనారాయణ, స్పెషల్ ఆఫీసర్ గంగారాం, ఎంపీడీవో ఎంఏ అలీం, తహసీల్దార్ భోజన్న, సర్పంచ్‌లు ప్రమీలా గౌడ్, అజ్మీరా తిరుపతి, డీటీ మాణిక్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరి రాంచందర్, ఎంపీటీసీ పర్వతి మల్లేశ్, భీంరావు, హెచ్ఎం రాథోడ్ రమేశ్, ఏపీఎం వెంకటేశ్వర్లు, ఆర్ఐలు సులోచన, శ్వేత రెడ్డి, ముత్తె భూమయ్య, కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కన్నెపల్లిలో..

కన్నెపల్లి, జనవరి 2 : మండలంలోని మాడవెల్లి, , జజ్జరవెల్లి గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో తహసీల్దార్ దత్తు ప్రసాద్‌రావు, ఎంపీడీవో రాధాకిషన్, ఏఈ బాపు, ఏవో శ్రీకాంత్, డీటీ గోవర్ధన్, ఆర్ఐ కిషన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

వేమనపల్లిలో..

వేమనపల్లి, జనవరి 2 : మండలంలోని వేమనపల్లి, రాజారాం గ్రామ పంచాయతీలో ప్రజా పాలన గ్రామ సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొళి స్వర్ణలత, జడ్పీటీసీ ఆర్ స్వర్ణలత, ఎంపీటీసీ సంతోష్, ఎంపీడీవో లక్ష్యయ్య, కో ఆప్షన్ జహిద్ అలీ, ఏఈ దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

జైపూర్ మండలంలో..

జైపూర్, డిసెంబర్ 2: మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో మండల ప్రత్యేకాధికారి వై రమేశ్‌బాబు, డీఈ విద్యాసాగర్, తహసీల్దార్ రమేశ్, ఎంపీడీవో సత్యనారాయణ, సర్పంచ్‌లు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

కోటపల్లి : దరఖాస్తులు స్వీకరిసున్న అధికారులు

మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసిన డైరెక్టర్

మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ హరీశ్‌గౌడ్

జన్నారం, జనవరి 2 :మండలంలోని జన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గర్రె పెల్లి హరీశ్‌గౌడ్ మంగళవారం మాజీ మంత్రి కే తారకరామారావును హైదరాబాద్‌లోని తన నివాసంలో మర్యాదపుర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలందరూ ఐక్యంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని మాజీ మంత్రి కేటీఆర్ సూచించారు.

4న కార్మల్ గోల్డెన్ జూబ్లీ వేడుకలు

మాట్లాడుతున్న సిస్టర్ రిన్సీ

మంచిర్యాల అర్బన్, జనవరి 2 : పట్టణంలోని ఏసీసీలో గల కార్మల్ కాన్వెంట్ హై స్కూల్ ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ నెల 4వ తేదీన గోల్డెన్ జూబ్లీ వేడుకలు నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ రిన్సీ తెలిపారు. మంగళ వారం పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడారు. తమ పాఠశాల సీఎంసీ(కాంగ్రెగేషన్ ఆఫ్ మథర్ ఆఫ్ కార్మల్) 50 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. 1973, జూన్‌లో మథర్ మేరీ 36 మంది విద్యార్థులతో ఏసీసీలో పాఠశాల ప్రారంభించారని, 1982లో ప్రిన్సిపాల్ సిస్టర్ పీనియ కొత్తగా నిర్మించిన హై స్కూల్ భవనంలో మార్చారని, ప్రస్తుతం 2147 మంది విద్యార్థులు ఈ విద్యాలయంలో విద్యనభ్యసిస్తున్నారన్నారు. ఇప్పటి వరకు 42 బ్యాచ్‌లు విద్య పూర్తి చేసుకొని ఉన్నత చదువులకు వెళ్లారన్నారు. ప్రస్తుతం పాఠశాలలో 69 మంది టీచర్లు, 36 మంది సపోర్టింగ్ సిబ్బంది పని చేస్తున్నారన్నారు. పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయ బృందం, సిబ్బంది సహాయసహకారాలతో విజయవంతంగా నడిపిస్తున్నామన్నారు. తమ పాఠశాలకు విద్యార్థులే బ్రాండ్ అంబాసిడర్లని గర్వంగా చెప్పారు. 4న పాఠశాలలో నిర్వహించే గోల్డెన్ జూబ్లీ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పీఎస్ఆర్‌తో పాటు కలెక్టర్ బదావత్ సంతోష్, రామగుండం సీపీ రెమా రాజేశ్వరీ, డీఈవో యాదయ్య, ఆదిలాబాద్ డయాసిస్ బిషప్ డాక్టర్ ప్రిన్స్ ఆంటోనీ, జోసెఫ్ కున్నత్, మథర్ జియో పిలిప్, ఎంఈవో పోచయ్య హాజరు కానున్నారన్నారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరు కావాలని ప్రిన్సిపాల్ కోరారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

మున్సిపల్ మేనేజర్‌కు వినతిపత్రం అందిస్తున్న కార్మికులు

మంచిర్యాలటౌన్, జనవరి 2: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం మంచిర్యాల జిల్లా యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు సుదమల్ల హరికృష్ణ మాట్లాడుతూ మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు యేటా సంక్రాంతికి ముందు ఇచ్చే స బ్బులు, నూనెలు, చెప్పులు వెంటనే ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి మాడుగుల నవీన్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పకుర్తి నర్సయ్య, ఉపాధ్యక్షుడు కోకిల శ్రీనివాస్, సుమన్, భూమేశ్, సది, సంతోష్, బాబు, తదితరులున్నారు.

గురుకుల ప్రవేశాలపై పోస్టర్ విడుదల

మంచిర్యాల అర్బన్, జనవరి 2 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానించే గోడ్ ప్రతులను మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావు మంగళవారం సాయంత్రం తన నివాసంలో గురుకుల విద్యాలయాల సిబ్బందితో కలిసి విడుదల చేశారు. అనంతరం ఎమ్మెల్యేకు గురుకులం సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గురుకులాల విద్యాలయాల రీజినల్ కో ఆర్డినేటర్ కొప్పుల స్వరూపా రాణి, డీసీవో రామాల బాలభాస్కర్, ప్రిన్సిపాల్ లలిత కుమారి, మోహన్, మహేశ్వరరావు, కే శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి

కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

- ఐఎన్‌టీయూసీ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు శంకర్‌రావు


ఆర్కే 5పై కార్మికులతో మాట్లాడుతున్న ఐఎన్‌టీయూసీ నాయకులు

శ్రీరాంపూర్, జనవరి 2 : సింగరేణిలో ప్రతిపక్ష, ప్రాతినిధ్య కార్మిక సంఘంగా కార్మికుల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఐఎన్‌టీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షుడు జే శంకర్‌రావు, కేంద్ర ఉపాధ్యక్షుడు కలవేణి శ్యామ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం శ్రీరాంపూర్ ఆర్కే 5గనిపై భరోసా యాత్ర నిర్వహించి కార్మికులను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు. సింగరేణిలో కార్మికులు మెజారిటీ ఏరియాల్లో ఐఎన్‌టీయూసీని ప్రాతినిధ్య కార్మిక సంఘంగా గెలిపించారని చెప్పారు. తమ ప్రధాన కార్యదర్శి జనక్‌ప్రసాద్ ఆధ్వర్యంలో కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ కేంద్ర కార్యదర్శి గరిగె స్వామి, ఏరియా కార్యదర్శి సమ్మిరెడ్డి, నాయకులూ ఆకుల రాజన్న, మల్లారెడ్డి, మహేందర్‌రెడ్డి, నీలం సదయ్య, నంబయ్య, భీమ్ రవి, జే నర్సింగ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన జీఎం

శ్రీరాంపూర్, జనవరి 2 : మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్‌రావును నూతన సంవత్సరం సందర్భంగా మంగళవారం శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సెక్యూరిటీ పోలీస్ మురళీమోహన్ పాల్గొన్నారు.

డీఈ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

కేక్ కట్ చేస్తున్న విద్యుత్ శాఖ డీఈ రాజన్న, ఉద్యోగులు

బెల్లంపల్లి, జనవరి 2: బెల్లంపల్లి విద్యుత్ శాఖ డీఈ కార్యాలయంలో మంగళవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యుత్ శాఖ డీఈ రాజన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. ఉద్యోగులు, సిబ్బంది ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా రాజన్న మాట్లాడుతూ విద్యుత్ సమస్యలపై వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఏడీఈ శ్రీనివాస్, రూరల్ ఏడీఈ రాంచందర్, ఏఈ శ్రీనివాస్, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

దండేపల్లిలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న పీఆర్టీయూ నాయకులు

దండేపల్లి, జనవరి 2: దండేపల్లిలోని ఎమ్మార్సీ ఆవరణలో పీఆర్టీయూటీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను మంగళవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించి పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను నూతన ప్రభుత్వం ప్రకటించాలని కోరారు. బదిలీ షెడ్యూల్ ప్రకటించాలని, 317 జీవో బాధితులను వారి సొంత జిల్లాలకు పంపించే విధంగా కార్యాచరణ ప్రకటించాలన్నారు. ఎఫ్ఎల్ఎన్, ఉన్నతి కార్యక్రమాలను రద్దు చేయాలని, మోడల్ స్కూల్‌లోని బదిలీలను వెంటనే చేపట్టాలన్నారు. కేజీబీవీ పాఠశాలల్లో సీఆర్టీల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు రావణవేణి రవి, మల్యాల మల్లేశ్, మండల నోడల్ అధికారి దుర్గం చిన్నయ్య, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు అప్పాల మనోహర్, వరలక్ష్మి, అన్నం సత్యనారాయణ, పాత రమేశ్, కర్నె నరేందర్, కొండు రామన్న, రాజమౌళి, శ్రీనివాస్, లచ్చన్న, నర్సయ్య, అక్కల మల్లేశం, రాజన్న, కాంతారావు తదితరులు ఉన్నారు.

మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం

మిత్రుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేస్తున్న మిత్ర బృందం

తాండూర్, జనవరి 2 : తోటి మిత్రుడు మృతి చెందగా స్నేహితులంతా కలిసి అతడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించి దాతృత్వం చాటుకున్నారు 1990-91 బ్యాచ్‌కు చెందిన మిత్రులు. తమ క్లాస్‌మెట్ బుచ్చయ్య(తాండూర్) కొన్ని నెలల క్రితం మరణించాడు. కుటుంబ ఆర్థిక పరిస్థితిని గమనించి బుచ్చయ్య భార్యకు మంగళవారం రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జంపాల వసంత్, సుంకరి వామన్, సత్యనారాయణ, బొమ్మినేని రామ్మూర్తి, గాజుల రమేశ్, మేడి మధు, తోగరి పెంటయ్య, తదితరులున్నారు.

కొత్త రేషన్ కార్డులను కచ్చితంగా ఇస్తాం

- అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలి
- చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి


మందమర్రిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

మందమర్రి, జనవరి 2: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కొత్త రేషన్ కార్డులను కచ్చితంగా ఇస్తామని చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. మందమర్రి మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలో మంగళవారం ఆయన పాల్గొని అర్జీదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. అధికారం చేపట్టిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ రూ.10 లక్షలకు పెంచి రెండు గ్యారంటీలను అమలు చేసినట్లు తెలిపారు. అభయ హస్తం పథకానికి అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలన్నారు. పలు కారణాలతో దరఖాస్తు చేయని వారిని గుర్తించి వారికి ఫోన్ చేసి వారి ఇండ్లకు వెళ్లి దరఖాస్తులు స్వీకరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, డీఆర్డీవో శేషాద్రి, మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు తదితరులు పాల్గొన్నారు.

చెన్నూర్ మండలంలో..

చెన్నూర్ రూరల్, జనవరి 2: మండలంలోని పొక్కూర్, బావురావుపేటలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆయన చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కిష్టంపేట, బీరెల్లిలో అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమాల్లో డీఆర్డీవో శేషాద్రి, ఎంపీడీవో శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారి కవిత, ఏపీవో గంగా భవానీ, ఐకేపీ ఏపీఎం ప్రమీల, ట్రాన్స్‌కో ఏఈ భాస్కర్, ఏఈవోలు సాగర్, రాజశేఖర్, వనదేవి, దివ్య, సర్పంచ్‌లు బుర్ర రాకేశ్ గౌడ్, ముత్యాల మౌనిక, కుక్కడపు నరేందర్, పంచాయతీ సెక్రటరీలు, పలు శాఖ అధికారులు పాల్గొన్నారు.

చెన్నూర్ పట్టణంలో..

చెన్నూర్, జనవరి 2: చెన్నూర్ మున్సిపాలిటీలోని 1వ వార్డులో ప్రజలను దరఖాస్తులను అధికారులతో కలిసి ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి స్వీకరించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్‌పర్సన్ అర్చనాగిల్డా, కౌన్సిలర్ పోగుల సతీశ్, డీఆర్డీవో శేషాద్రి, మున్సిపల్ కమిషనర్ గంగాధర్ పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్‌లో..

రామకృష్ణాపూర్, జనవరి 2: అర్హులందరూ అభయహస్తం దరఖాస్తులు అందించాలని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి అధికారులను ఆదేశించారు. మంగళవారం క్యాతనపల్లి మున్సిపాలిటీ 16వ వార్డులో దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. దరఖాస్తు చేయని వారి ఇంటికి వెళ్లి, లేదా ఫోన్ చేసి మాట్లాడి అభయహస్తం దరఖాస్తు చేసుకునేలా చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ, డీఆర్డీవో శేషాద్రి, మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ, వైస్ చైర్మన్ విద్యాసాగర్‌రెడ్డి, 16వ వార్డు కౌన్సిలర్ మేకల తిరుమల, ప్రజాపాలన కార్యక్రమ అధికారులు, వివిధ వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

రేణుకా ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు

చెన్నూర్ టౌన్, జనవరి 2 : చెన్నూర్ పట్టణంలోని రేణుకా ఎల్లమ్మకు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. గౌడ సంఘం నాయకులు పలు సమస్యలను విన్నవించగా, ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి, చెన్నూర్ గౌడ సంఘం అధ్యక్షుడు అశోక్ గౌడ్, సభ్యులు సత్యనారాయణ గౌడ్, నర్సాగౌడ్, శ్రీకాంత్ గౌడ్, రఘు గౌడ్, గీత కార్మికులు, గౌడ సంఘం, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప మండల పూజ

రామకృష్ణాపూర్, జనవరి 1: క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్‌లోని శ్రీవిజయ గణపతి ఆలయ ప్రాంగణంలో ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని అయ్యప్ప దీక్షాపరులు, ఆలయకమిటీ ఆధ్వర్యంలో వైభవంగా అయ్యప్ప మహా మండల పూజ నిర్వహించారు. గత 30 ఏళ్లుగా జనవరి 1న అయ్యప్ప భక్తులు మహామండల పడిపూజ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గాదెరాజు కృష్ణమూర్తి గురుస్వామి, ఆలయ పూజారులు తనుగుల రాజేందర్‌శర్మ, రామకృష్ణమూర్తి, నాయకులు, అయ్యప్ప స్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నిరంతరం తాగునీటి సరఫరా

నస్పూర్, జనవరి 2: మిషన్ భగీరథ ద్వారా నిరంతరం శుద్ధమైన తాగునీటిని సరఫరా చేయనున్నట్లు కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం నస్పూర్‌లోని కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్,ఆర్డీవో రాములుతో కలిసి మిషన్ భగీరథ ఇంజినీర్లు, మున్సిపల్ కమిషనర్లు, ఇంజినీరింగ్ విభాగం అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 14న నస్పూర్, మంచిర్యాల, లక్షెట్టిపేట మున్సిపాలిటీల పరిధిలో అన్ని వార్డులకు మిషన్ పథకం ద్వారా తాగునీటిని సరఫరా ప్రారంభించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు, అధికారులు పాల్గొన్నారు.

రాములవారి అక్షింతల శోభాయాత్ర

మందమర్రిరూరల్ : పొన్నారంలో రాములవారి అక్షింతల శోభాయాత్ర

మందమర్రి రూరల్, జనవరి 2 : మందమర్రి మండలంలోని పొన్నారం గ్రామంలో శ్రీరాముల వారి అక్షింతల శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహించి రాములవారి అక్షింతలను పంపిణీ చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంకె లక్ష్మీ శ్రీనివాస్, ఉప సర్పంచ్ వాల రవీందర్ రావు, పెంచాల మధు, సంతోష్, దొడ్డ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

తాండూర్‌లో..

తాండూర్, జనవరి 2 : అయోధ్య నుంచి శ్రీ రామ తీర్థ క్షేత్ర ట్రస్ట్ ద్వారా తాండూరు మండలం బోయపల్లికి వచ్చిన రాములోరి అక్షింతల శోభాయాత్ర సోమవారం వైభవంగా నిర్వహించారు. అయోధ్య రామ మందిర శ్రీరామ్ పాదాల చెంత నుంచి వచ్చిన పవిత్రమైన అక్షింతలకి బోయపల్లిలో శోభాయాత్ర ద్వారా స్వాగతం పలికి అనంతరం గ్రామంలోని శ్రీ హనుమా